జ్వాల తెలుగు న్యూస్
RNI NO: TELTEL/2023/88524
# మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...
12 ఏప్రిల్ 2026 మెదక్ పేజీలు :4 వెల రూ.:2 ఎడిటర్: సిహెచ్. శివకుమార్ సంపుటి 02 సంచిక 132

# బుల్డోజర్ల గర్జన

## ఐలాపూర్‌లో హైడ్రా 'మెగా' ఆపరేషన్




**15,000 కోట్ల ప్రభుత్వ భూమి విముక్తి**
**కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేసి అక్రమ కట్టడాలు**
**నేలమట్టం**
**కబ్జా కోరల్లో 860 ఎకరాలు**
**ఇన్నేళ్ల అరాచకానికి రంగనాథ్ టీమ్ చెక్**
**పేదల ముసుగులో భూదందా**
**అద్దెకు మనుషులను దించి డ్రామాలు ఆడిన కబ్జాదారులు**
**హర్షం వ్యక్తం చేస్తున్న ప్లాట్ యజమానులు**

హైదరాబాద్ ఏప్రిల్ 11: సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం లిఐలాపూర్‌లి గ్రామం మరోసారి హైడ్రా యాక్షన్‌తో దద్దరిల్లింది. ప్రభుత్వ భూములను కాపాడటమే లక్ష్యంగా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో అధికారులు బుల్డోజర్లకు పని చెప్పారు. సుమారు లి?15,000 కోట్లలి విలువైన 860 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడేందుకు ఈ భారీ ఆపరేషన్ చేపట్టారు.

**అక్రమ నిర్మాణాల విధ్వంసం**

ఐలాపూర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఒక 6 అంతస్తుల భారీ భవనాన్ని, అలాగే కోర్టు 'స్టేటస్ కో' ఉత్తర్వులు ఉన్నప్పటికీ నిర్మించిన ఓ గెస్ట్ హౌస్‌ను అధికారులు కూల్చివేశారు. కూల్చివేతల సమయంలో ఉద్రిక్తత తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

**కబ్జాదారుల మాయాజాలం:**

హైడ్రా రాకను గమనించిన భవన యజమానులు, ఆ బిల్డింగ్ నివాసయోగ్యంగా ఉందని భ్రమ కలిగించేందుకు అప్పటికప్పుడు కొంతమందిని అద్దెకు దించి నాటకమాడారు. అయితే, క్షేత్రస్థాయిలో లోతుగా పరిశీలించిన అధికారులు, వారు కేవలం కూల్చివేతలను ఆపేందుకు వచ్చిన వారేనని గుర్తించి, వారిని ఖాళీ చేయించి మరీ భవనాన్ని నేలమట్టం చేశారు.

**ముఖీం అరాచకాలపై కమిషనర్ ఆగ్రహం:**

కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. ముఖీం అనే వ్యక్తి 2006లో చిన్న ఫామ్ హౌస్‌తో మొదలై, నేడు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడని మండిపడ్డారు. పేదలకు వంద గజాలను 10 లక్షలకు విక్రయిస్తూ


మిగతా 2లో




## తొలి కేబినెట్ లోనే 'ఆయుష్మాన్ భారత్'..

**బెంగాల్ ప్రజలకు ఆరోగ్య భరోసా**
**పథకాలు ఆగవు.. ఇంకా మెరుగ్గా అందుతాయి:**
**బీజేపీ భరోసా**
**టీఎంసీ ప్రభుత్వం ప్రజలకు చేసిన అన్యాయం ముగిసే రోజులు వచ్చాయి: ప్రధాని మోదీ**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. బెంగాల్ ప్రజలు చూపుతున్న ఆదరణ తనను ఆశ్చర్యానికి గురిచేస్తోందని ఆయన అన్నారు. "మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ జనసందోహాన్ని, వారిలో ఉన్న ఉత్సాహాన్ని నా సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదు. గుజరాత్‌లో కూడా ఇలాంటి సభ ఏర్పాటు చేయడం కష్టమేమో" అంటూ మోదీ వ్యాఖ్యానించారు.





## ఆకతాయిల వెర్రి వేషాలు

**డీజీపీ కార్యాలయం విలువైన సమయం వృథా**
**బెదిరింపులకు భయపడొద్దు**
**తప్పుడు ప్రచారాలపై పోలీసుల సీరియస్ వార్నింగ్**
**స్టార్ హీరోల భద్రతతో ఆటలా?**
**నిందితులపై ఉక్కుపాదం మోపుతామన్న అధికారులు**

## తొలి అడుగు 'జగ్ విక్రమ్'దే..

**ఉద్రిక్తతల తర్వాత జలసంధిని దాటిన తొలి ట్యాంకర్**
**వారం రోజుల నిరీక్షణకు తెర**
**గల్ఫ్ నుంచి గమ్యం వైపు భారత ఎల్పీజీ నౌక**
**అర్ధరాత్రి సాహసం..**
**సురక్షితంగా ఒమన్ గల్ఫ్‌లోకి ప్రవేశించిన 20 వేల టన్నుల గ్యాస్ లోడ్**




# మొరాయిస్తున్న సర్వర్

**వేధిస్తున్న ఎండలు**
**చౌక ధరల దుకాణాల వద్ద పడిగాపులు**
**18 కిలోల బియ్యం..**
**మూడు సార్లు బయోమెట్రిక్**
**ఆలస్యమవుతున్న పంపిణీ ప్రక్రియ**
**టోకెన్ల తిప్పలు రోజూ 50 మందికే అవకాశం**
**వెనుదిరుగుతున్న కార్డుదారులు**
**ఏ నెలకు ఆ నెల ఇస్తేనే మేలు**
**డీలర్లు, వినియోగదారుల ఆవేదన**



హైదరాబాద్ ఏప్రిల్ 11: తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి ఒకేసారి రేషన్ బియ్యం పంపిణీ చేసే ప్రక్రియ ప్రహసనంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా చౌక ధరల దుకాణాల వద్ద తెల్లవారుజాము నుంచే కార్డుదారులు క్యూ కడుతున్నారు. భానుడు నిప్పులు కురిపిస్తున్నా, పనులు మానుకుని బియ్యం కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సాంకేతిక సమస్యల జలగ:**

ముఖ్యంగా లిసర్వర్ మొరాయించడంలి, నెట్‌వర్క్ సమస్యలు పంపిణీని నెమ్మదింపజేస్తున్నాయి. మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి ఇస్తుండటంతో, ప్రతి లబ్ధిదారుడి నుంచి మూడుసార్లు బయోమెట్రిక్ వేలిముద్రలు తీసుకోవాల్సి

మిగతా 2లో



# కేంద్రం బంపర్ ఆఫర్

**ఇక కరెంట్ బిల్లు కష్టాలకు చెక్.. మీ ఇంటిపైనే విద్యుత్ కేంద్రం**
**కోటి ఇళ్లకు సోలార్ పలకలు – భారీగా సబ్సిడీ.**
**ఖర్చు తక్కువ.. లాభం ఎక్కువ**
**40 శాతం రాయితీతో 'సూర్యఘర్' పథకం**
**అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇచ్చి డబ్బు సంపాదించే అవకాశం**

హైదరాబాద్ ఏప్రిల్ 11: దేశవ్యాప్తంగా మధ్యతరగతి గృహాల విద్యుత్ కష్టాలను తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక అడుగు వేసింది. 'పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' ద్వారా కోటి ఇళ్లకు సోలార్ పలకలను అందించడమే లక్ష్యంగా భారీ సబ్సిడీలను ప్రకటిస్తోంది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కలెక్టర్లు ప్రత్యేక రథాల ద్వారా ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నెలకు దాదాపు 360 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును పొందే అవకాశం ఉండటంతో సామాన్యుల్లో ఈ పథకంపై ఆసక్తి పెరుగుతోంది.

**తక్కువ ఖర్చు.. ఎక్కువ సబ్సిడీ**

సాధారణంగా సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలంటే వేలల్లో ఖర్చవుతుందని అందరూ వెనకడుగు వేస్తుంటారు. అయితే ప్రభుత్వం అందిస్తున్న లి40 శాతం రాయితీతో ఇప్పుడు ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. ఉదాహరణకు, కేవలం 80 చదరపు అడుగుల స్థలంలో 1 కిలోవాట్ యూనిట్ పెట్టుకోవాలంటే సుమారు 60 వేల నుంచి 70 వేల ఖర్చవుతుంది. కానీ కేంద్రం ఇచ్చే 30 వేల రాయితీ వల్ల, కేవలం లి30 వేల నుంచేలిలి మీ ఇంటిపై సోలార్ సెటప్‌ను సిద్ధం చేసుకోవచ్చు. దీనివల్ల ప్రతి నెలా సుమారు 346 విలువైన విద్యుత్ ఆదా అవుతుంది.


**పెద్ద ఇళ్లకు మరింత మేలు**

మరింత ఎక్కువ విద్యుత్ అవసరమయ్యే వారు 2 లేదా 3 కిలోవాట్ల యూనిట్లను ఎంచుకోవచ్చు. 2 కిలోవాట్ల యూనిట్ కోసం 160 చ.అడుగుల స్థలం ఉండాలి. దీనికి అయ్యే ?1.50 లక్షల ఖర్చులో ప్రభుత్వం

మిగతా 2లో

## అతివేగమే విలన్

**మృత్యు పాశమైన శనివారం**
**కటిహార్‌లో పది మంది బలి**
**పూర్ణియాలో విషాద ఛాయలు**
**రోడ్డు ప్రమాదంలో ఒకే ప్రాంతానికి చెందిన పది మంది మృతి**
**బస్సు-ట్రక్కు ఎదురెదురుగా ఢీ.. పలువురి పరిస్థితి విషమం**




## మహాత్మా పూలేకు ఘన నివాళి!



మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
ఆదివారం 12-04-2026

## బుల్డోజర్ల గర్జన

కోట్లు గడించాడని, 1998 నుంచి ఉన్న కోర్టు ఉత్తర్వులను ఇతను తుంగలో తొక్కాడని స్పష్టం చేశారు.
బాధితుల్లో కొత్త ఆశలు:
దాదాపు 40 ఏళ్ల క్రితం ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసి, కబ్జాదారుల వేధింపులతో ఇబ్బంది పడుతున్న రాజగోపాల్ నగర్ వాసులు హైడ్రా చర్యలను స్వాగతించారు. "ఇన్నేళ్లు ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాకు న్యాయం చేస్తోంది" అంటూ సీఎం చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు.
స్పష్టమైన సందేశం:
ఐలాపూర్ తండాలోని పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా, కేవలం ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని హైడ్రా ప్రకటించింది. అక్రమ కట్టడాల విషయంలో వెనక్కి తగ్గేదే లేదని ఈ ఆపరేషన్ ద్వారా ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది.

## కేంద్రం బంపర్ ఆఫర్

60 వేల రాయితీలి ఇస్తుంది. ఫలితంగా నెలకు 1,328 వరకు బిల్లు తగ్గుతుంది. ఇక 3 కిలోవాట్ల యూనిట్ పెట్టుకుంటే, ఏకంగా 78 వేల రాయితీలి లభిస్తుంది. 240 చ.అడుగుల స్థలం ఉంటే చాలు, నెలకు ?2,330 విలువైన కరెంటును మీరే సొంతంగా ఉత్పత్తి చేసుకోవచ్చు.
లికరెంటు వాడుకోవడమే కాదు.. అమ్ముకోవచ్చు కూడా!
ఈ పథకంలో మరో విశేషం ఏమిటంటే, మీ ఇంటి అవసరాలకు పోను అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానం చేయవచ్చు. మీటర్ రీడింగ్ ఆధారంగా మీరు ఇచ్చే ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం 2.54 చొప్పునలి నగదును మీ ఖాతాలో జమ చేస్తుంది. అంటే కరెంటు బిల్లు కట్టడం మానేసి, రివర్స్‌లో ప్రభుత్వం నుంచే డబ్బులు పొందే అవకాశం కలుగుతుంది.
లిదరఖాస్తు చేసుకోవడం ఎలా?
భారత పౌరులై ఉండి, సొంత ఇంటిపై ఖాళీ స్థలం, విద్యుత్ కనెక్షన్ ఉన్న ఎవరైనా ఈ పథకానికి అర్హులు. గతంలో సోలార్ రాయితీ పొందని వారు అధికారిక వెబ్‌సైట్  లో విద్యుత్ బిల్లు, బ్యాంక్ వివరాలతో దరఖాస్తు చేసుకోవాలి. డిస్కం అధికారులు అనుమతి ఇచ్చిన వెంటనే పలకలు, ఇన్వర్టర్ మరియు రీడింగ్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమవుతుంది.

## అతివేగమే విలన్

**కటిహార్ (బిహార్) ఏప్రిల్ 11:** బిహార్ రాష్ట్రం కటిహార్ జిల్లాలో శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒక ప్రైవేట్ బస్సు, పికప్ ట్రక్కు అతివేగంతో ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో పది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాద ధాటికి రెండు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి.
**ఘటన వివరాలు:**స్థానిక సమాచారం ప్రకారం, కటిహార్ ప్రధాన రహదారిపై ప్రయాణిస్తున్న బస్సు, ఎదురుగా వస్తున్న పికప్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఘటనా స్థలంలోనే పలువురు మరణించగా, మరికొందరు ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు విడిచారు.

## మొరాయిస్తున్న సర్వర్

వస్తోంది. ఒక్కోసారి ఈ-పాస్ మిషన్లు సహకరించకపోవడం, వేలిముద్రలు పడకపోవడంతో కార్డుదారులు రోజుల తరబడి షాపుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.
**టోకెన్ల విధానం - కార్డుదారుల బెంబేలు:**
జనం తాకిడిని తట్టుకోలేక డీలర్లు టోకెన్ల విధానాన్ని అమల్లోకి తెచ్చారు. రోజుకు కేవలం 40 నుంచి 50 మందికి మాత్రమే బియ్యం ఇస్తుండటంతో, వందలాది మంది నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. "బియ్యం నిల్వలు అయిపోతాయేమో" అన్న ఆందోళనతో జనం ఒక్కసారిగా దుకాణాల వద్ద ఎగబడుతున్నారు.
**అక్రమార్కుల ఆరోపణలు:**సన్న బియ్యం పంపిణీ పథకం కింద ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు కలిపి 18 కిలోల బియ్యం అందుతున్నాయి. అయితే ఇదే తరుణంలో కొందరు దళారులు రంగంలోకి దిగి, సన్న బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు, డీలర్లు కూడా ఈ రద్దీని తట్టుకోలేక "ఏ నెలకు ఆ నెల పంపిణీ చేస్తేనే బాగుంటుంది" అని అభిప్రాయపడు తున్నారు.పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం పంపిణీ నెల మొత్తం కొనసాగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అయితే, క్షేత్రస్థాయిలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించి, ఎండల తీవ్రత దృష్ట్యా పంపిణీ వేగవంతం చేయాలని కార్డుదారులు కోరుతున్నారు.

## మహాత్మా పూలేకు ఘన నివాళి!



**ఢిల్లీ ఏప్రిల్ 11:** సామాజిక విప్లవకారుడు, బహుజన తత్వవేత్త లిమహాత్మా జ్యోతిరావు పూలేజయంతిని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిలి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, తన నివాసంలో పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, అంజలి నివేదించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, స్త్రీ విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోందని పునరుద్ఘాటించారు. సమాజంలోని అసమానతలను తొలగించి, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించడమే పూలేకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి కూడా పాల్గొని, పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. దేశంలో విద్యా విప్లవానికి నాంది పలికిన పూలే స్ఫూర్తి నేటి తరం యువతకు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆ మహనీయుడి సేవలను స్మరించుకున్నారు.

# తొలి కేబినెట్‌లోనే 'ఆయుష్మాన్ భారత్

**తూర్పు బర్ధమాన్ ఏప్రిల్ 11**: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. బెంగాల్ ప్రజలు చూపుతున్న ఆదరణ తనను ఆశ్చర్యానికి గురిచేస్తోందని ఆయన అన్నారు. "మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ జనసందోహాన్ని, వారిలో ఉన్న ఉత్సాహాన్ని నా సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదు. గుజరాత్‌లో కూడా ఇలాంటి సభ ఏర్పాటు చేయడం కష్టమేమో" అంటూ మోదీ వ్యాఖ్యానించారు. మే 4న వెలువడనున్న ఫలితాలు రాష్ట్రంలో రాబోయే పెను మార్పులకు నిదర్శనమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
**టీఎంసీ అవినీతిపై విమర్శనాస్త్రాలు**
గత 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్  పాలనలో రాష్ట్రం అవినీతిమయమైందని మోదీ మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే టీఎంసీ ప్రభుత్వ అవినీతిపై లిశ్వేతపత్రంలి విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు నిలిపివేస్తారంటూ టీఎంసీ చేస్తున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఆపబోమని, కేవలం టీఎంసీ నేతల 'అవినీతి దోపిడీ దుకాణాలను' మాత్రమే మూసివేస్తామని స్పష్టం చేశారు.
**ఆరోగ్య భరోసా.. చొరబాటుదారులపై ఉక్కుపాదం**
రాష్ట్ర ప్రజలకు కేంద్ర పథకాలను దూరం చేస్తున్నారని మోదీ విమర్శించారు. "బిజెపి ప్రభుత్వం రాగానే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో జరిగే తొలి కేబినెట్ సమావేశంలోనే లిఆయుష్మాన్ భారత్‌లి అమలుపై తీర్మానం చేస్తాం" అని ప్రకటించారు. అలాగే, రాష్ట్రంలో చొరబాటుదారుల సమస్యపై మోదీ హెచ్చరికలు జారీ చేశారు. నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి చొరబాటుదారులకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
**మే 4న తుది తీర్పు:** పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో మిగిలిన విడతల పోలింగ్ జరగనుంది. ఇప్పటికే కేరళ, పుదుచ్చేరి, అస్సాంలలో పోలింగ్ ముగియగా, తమిళనాడులో ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు లిమే 4వ తేదీనలి విడుదల కానున్నాయి.

## తొలి అడుగు 'జగ్ విక్రమ్'దే..

న్యూఢిల్లీ/ముంబై ఏప్రిల్ 11: అమెరికా మరియు ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత, ప్రపంచంలోనే అత్యంత కీలకమైన సముద్ర మార్గం 'హర్మూజ్ జలసంధి' (స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్) గుండా ప్రయాణించిన లితొలి భారత ఎల్పీజీ ట్యాంకర్‌గా లి'జగ్ విక్రమ్'లిలి రికార్డు సృష్టించింది. గల్ఫ్ జలాల్లో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా గత వారం రోజులుగా అక్కడే నిలిచిపోయిన ఈ నౌక, పరిస్థితులు చక్కబడటంతో ఎట్టకేలకు సురక్షితంగా జలసంధిని దాటింది.
**గల్ఫ్ నుంచి భారత్‌కు భారీ లోడ్**
ముంబైకి చెందిన 'గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీ' యాజమాన్యంలోని జగ్ విక్రమ్, సుమారు లి20 వేల టన్నుల భారీ ఎల్పీజీలి లోడ్‌తో భారత్‌కు బయల్దేరింది. శు క్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జలసంధిని దాటిన ఈ నౌక, శనివారం మధ్యాహ్నానికి గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోకి ప్రవేశించిందని షిప్పింగ్ డేటా నివేదికలు స్పష్టం చేశాయి. ప్రయాణానికి అనుమతి లభించే వరకు ఈ నౌక వారం రోజులకు పైగా గల్ఫ్ జలాల్లోనే వేచి చూడాల్సి వచ్చింది.
**వరుసలో మరిన్ని నౌకలు**
జగ్ విక్రమ్ రాకతో, పర్షియన్ గల్ఫ్‌లో నిలిచిపోయిన మిగిలిన భారత నౌకల ప్రయాణానికి కూడా మార్గం సుగమమైంది. ప్రస్తుతం మరో లి15 భారత రిజిస్టర్డ్ నౌకలులి పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోనే ఉన్నట్లు సమాచారం. వీటిలో:
4 ముడి చమురు ట్యాంకర్లు.
1 ఎల్ఎన్, 1 ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్.
1 రసాయన ఉత్పత్తుల ట్యాంకర్.
3 కంటైనర్ నౌకలు, 2 బల్క్ క్యారియర్లు మరియు 3 ఇతర నౌకలు ఉన్నాయి.
ఈ నౌకలన్నీ కూడా త్వరలోనే హర్మూజ్ జలసంధిని దాటి భారత్ చేరుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ పరిణామం భారత ఇంధన సరఫరా వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తోంది.

## ఆకతాయిల వెర్రి వేషాలు..

**చెన్నై ఏప్రిల్ 11:** తమిళ సినీ దిగ్గజాలు సూపర్ స్టార్ రజనీకాంత్, హీరో ధనుష్ నివాసాలలో బాంబులు అమర్చినట్లు వచ్చిన ఒక బెదిరింపు ఈమెయిల్ చెన్నై నగరాన్ని ఒక్కసారిగా భయాందోళనలకు గురిచేసింది. నేరుగా తమిళనాడు డీజీపీ కార్యాలయా నికే ఈ సందేశం రావడంతో పోలీసు యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమైంది.
**అర్ధరాత్రి హైడ్రామా..**
పోయెస్ గార్డెన్‌లోని రజనీకాంత్ నివాసం, అల్వార్‌పేటలోని ధనుష్ నివాసాల్లో బాంబులు ఉన్నాయని, అవి ఏ క్షణమైనా పేలవచ్చని సదరు ఈమెయిల్‌లో పేర్కొన్నారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు బాంబు స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్‌లతో కలిసి రంగంలోకి దిగారు. సుమారు గంటన్నర పాటు ఇద్దరు నటుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. చివరకు ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అది లి'ఫేక్ మెయిల్'లి అని అధికారులు ధృవీకరించారు. దీంతో అభిమానులు, కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.
**గతంలోనూ ఇలాంటి ఘటనలు..**
గతంలోనూ హీరోలు విజయ్, అజిత్ ఇళ్లకు ఇలాంటి బెదిరింపులు వచ్చినప్పటికీ, ఈసారి నేరుగా డీజీపీ కార్యాలయానికే మెయిల్ రావడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని అధికారులు భావిస్తున్నారు. ఆకతాయిల చర్య వల్ల పోలీసు యంత్రాంగం విలువైన సమయం వృధా అవ్వడమే కాకుండా, ప్రజల్లో అనవసర భయాందోళనలు కలుగుతున్నాయని పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
**నిందితుల కోసం గాలింపు**
ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది? ఏ ఐపీ అడ్రస్ ద్వారా పంపారు? అనే కోణంలో సైబర్ క్రైమ్ విభాగం దర్యాప్తును ముమ్మరం చేసింది. తప్పుడు సమాచారంతో గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. ముందుజాగ్రత్త చర్యగా రజనీకాంత్, ధనుష్ నివాసాల వద్ద పోలీసు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## నిధుల సద్వినియోగమే లక్ష్యం

శ్రీకాకుళం ఏప్రిల్ 11:  శ్రీకాకుళం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో పూర్తి చేసిన రహదారులను ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు.
**రవాణా కష్టాలకు చెక్.. రూ. 3 కోట్లతో నూతన రహదారులు**
గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ మంత్రి రామ్మోహన్ నాయుడు కీలక పనులు ప్రారంభించారు.సీ.ఎస్.పి రోడ్డు నుండి ఇప్పిలి వరకు లిరూ. 2 కోట్లలి భారీ నిధులతో నిర్మించిన బి.టి రహదారిని మంత్రి ప్రారంభించారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ పనులు పూర్తి కావడంతో స్థానిక వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వాడాడ గ్రామంలో ఉపాధి హామీ నిధులతో సుమారు లిలికోటి రూపాయలతోలి నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించారు.
**రైతులకు భరోసా: వాడాడ చెరువు ఆధునీకరణ**
పర్యటనలో భాగంగా వాడాడ చెరువును మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు ఆక్రమణలకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లి సాగునీటి అవసరాలకు వీలుగా చెరువును ఆధునీకరించి, రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.పల్లెల ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే రవాణా, సాగునీరు పటిష్టంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.
**గత ప్రభుత్వ వైఫల్యాల నుంచి శాశ్వత పరిష్కారం వైపు..**"గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడుతున్నాం" అని మంత్రి పునరుద్ఘాటించారు. ప్రజల అవసరాలపై అధికారులు త్వరితగతిన స్పందించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.
**ప్రభుత్వ యంత్రాంగం మరియు నాయకుల స్పందన** నియోజకవర్గంలో రోడ్ల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నామని, ప్రతి గ్రామానికి బి.టి రోడ్డు సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు.ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో శాశ్వత ఆస్తులను సృష్టిస్తున్నామని, పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం  కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేశారు.మంత్రి రామ్మోహన్ నాయుడు స్వయంగా గ్రామంలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకోవడం పట్ల వాడాడ, ఇప్పిలి గ్రామస్తులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

## విమర్శలు పక్కన పెట్టండి.. అభివృద్ధి చేసి చూపండి!

5 వేల ఎకరాల భూమి సిద్ధంగా ఉంది.నేడు ఎకరం ధర రూ. 10 కోట్లుగా లెక్కించినా లిరూ. 50 వేల కోట్లలి ఆస్తి ప్రభుత్వానికి ఉంది. భవిష్యత్తులో ఎకరం విలువ రూ. 20 కోట్లకు చేరితే అది లిలక్ష కోట్ల సంపదగాలి మారుతుంది.వాస్తవాలు తెలియక, పిచ్చి పట్టినట్లు మాట్లాడే వారి మాటలను ప్రజలే తిప్పికొడతారని ఆయన మండిపడ్డారు.
**హైదరాబాద్‌ను మించిన అభివృద్ధి సాధ్యమే!**
తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ పాత్రను ఉదహరిస్తూ ఏపీ భవిష్యత్తుపై చంద్రబాబు భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఆదాయం వల్లనే తెలంగాణ తలసరి ఆదాయంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ఆ రాష్ట్ర ఆదాయంలో లి70 శాతంలి ఒక్క హైదరాబాద్ నుంచే వస్తోంది. సైబరాబాద్, ఐటీ కారిడార్ల తరహాలోనే అమరావతిని నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా మారుస్తామన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, అమరావతి ద్వారా ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
**కార్యకర్తల కోసం 'ఈ3'మంత్రం (ఎథికల్, ఎకనామిక్, ఎన్‌పవర్‌మెంట్).**
పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి ఒక నూతన విధానాన్ని ప్రకటించారు.
"సొంత కుటుంబం గురించి నేను ఎలా ఆలోచిస్తానో.. నా టీడీపీ కుటుంబం (కార్యకర్తల) గురించి కూడా అలాగే ఆలోచిస్తున్నా. నీతి మరియు నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు  కార్యక్రమాన్ని అమలు చేస్తాం."
**క్లీన్ పాలిటిక్స్.. పాజిటివ్ ఓటింగ్**
రాజకీయాల్లో నైతికతకు పెద్దపీట వేయాలని నాయకులకు సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 'క్లీన్ అండ్ గ్రీన్', 'క్లీన్ ఎనర్జీ'తో పాటు 'క్లీన్ పాలిటిక్స్' కూడా అమలు కావాలి.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, ప్రజల్లో 'పాజిటివ్ ఓటింగ్' పెరిగేలా పనిచేయాలి.నాయకులు కేవలం ప్రసంగాలు చేయడం కాకుండా, ప్రజల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఎం పార్టీ కార్యకర్తలతో కలిసి కాఫీ తాగుతూ, వారితో ఆత్మీయంగా మాట్లాడటం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా.

### - సామాజిక సమానత్వానికి

### వైఎస్ఆర్సిపి నేతల ఘన నివాళులు



హిందూపురం: లేపాక్షి టైమ్స్.అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హిందూపురం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవప్రదంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గుడ్డంపల్లి వేణురెడ్డి మాట్లాడుతూ... కులవ్యవస్థకు సవాల్ విసిరి, సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వం పూలే గారిదని కొనియాడారు.మహిళా విద్యకు మార్గదర్శకుడిగా నిలిచి,సమానత్వ స్ఫూర్తిని సమాజంలో నాటిన గొప్ప సంస్కర్తగా ఆయనను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు,మండల,టౌన్ కన్వీనర్లు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,వార్డు ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ స్థాయి నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనే యువతకు మార్గదర్శకం

## బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి

**అమీన్‌పూర్, ఏప్రిల్ 11(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్‌ఎంసి పరిధిలోని సాయి అంబికా కాలనీలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. కాలనీ నివాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

పేందర్ రెడ్డి ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

సమాజ సంస్కర్త పూలే: సమాజంలో పాతుకుపోయిన అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ధీశాలి జ్యోతిరావు పూలే అని కొనియాడారు.

విద్యతోనే సాధికారత: విద్య లేనిదే అభివృద్ధి సాధ్యం కాదని నమ్మిన పూలే, మహిళల విద్య కోసం ఎంతో కృషి చేశారని, నేటి తరం ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

యువతకు సందేశం: మహనీయుల జీవిత చరిత్రలను కేవలం చదవడమే కాకుండా, వారు ఆశించిన సమసమాజ స్థాపన కోసం యువత నడుం బిగించాలని కోరారు.

పేదల సంక్షేమమే ధ్యేయం: పూలే ఆశయాలకు అనుగుణంగానే బిఆర్ఎస్ పార్టీ పేదల సంక్షేమం కోసం పని చేస్తోందని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందాలన్నదే లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ తలారి రాములు, కాలనీ కమిటీ సభ్యులు, శ్రీధర్ రెడ్డి,స్థానిక బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు , యువకులు, గ్యానం, సురేష్, మరియు పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.







# లిటిల్ మిలీనియం' నుండి 'బ్లూమ్ నెస్ట్' గా నూతన ప్రస్థానం..

## సరికొత్త హంగులతో విద్యా సేవల ఆవిష్కరణ !

**అమీన్ పూర్ ఏప్రిల్ 11 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** గత తొమ్మిది సంవత్సరాలుగా బీరంగూడ పరిసర ప్రాంతాల్లో 'లిటిల్ మిలీనియం' పేరుతో చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించిన విద్యాసంస్థ, ఇప్పుడు 'బ్లూమ్ నెస్ట్ ప్రిస్కూల్ a డేకేర్' పేరుతో స్వంత బ్రాండ్‌గా సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కొల్లూరి మల్లేష్ గారు నూతన లోగోను ఆవిష్కరించారు.

యాజమాన్యం మరియు ఉపాధ్యాయుల విశిష్టత:

ఈ సందర్భంగా ఫౌండర్ డైరెక్టర్ ఎస్. విద్య, అకడమిక్ హెడ్ ప్రత్యూష రెడ్డి, మరియు సెంటర్ హెడ్ బి. సుధ మాట్లాడుతూ పాఠశాల యొక్క నూతన విధివిధానాలను వెల్లడించారు:

లి నాలుగు మూలస్తంభాలు: 'బ్లూమ్ నెస్ట్' విద్యార్థులను గౌరవం, కుతూహలం , ఆత్మవిశ్వాసం, మరియు స్వేచ్ఛా స్వభావం అనే నాలుగు ముఖ్య సూత్రాల ప్రాతిపదికన తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

లి టీచర్స్ అంకితభావం: బ్రాండ్ పేరు మారినప్పటికీ, పిల్లలకు విద్యను బోధించే ఉపాధ్యాయులు, వారి చూపే ప్రేమ, మరియు సేవా ప్రమాణాలలో ఎలాంటి మార్పు ఉండదని, భవిష్యత్తులో ఈ నాణ్యతను మరింత పెంచుతామని హామీ ఇచ్చారు.

నూతన పాఠ్యపుస్తకాలు: ఎన్. ఈ. పి. 2020 మరియు ఎన్. సి. ఎఫ్. 2023 ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన నూతన పాఠ్యపుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

తరగతుల పేర్లలో మార్పులు:

చిన్నారుల ఎదుగుదలకు అనుగుణంగా తరగతుల పేర్లను కూడా వినూత్నంగా మార్చడం జరిగింది:

లి ప్లే గ్రూప్ a నర్సరీ: బ్లూమింగ్ బడ్స్-1 a 2

లి ఎల్ కె జి: బ్లూమింగ్ వింగ్స్

౨ యు కె జి: బ్లూమింగ్ ఫ్లైయర్స్

తల్లిదండ్రుల భాగస్వామ్యం:ఈ మార్పులో తల్లిదండ్రుల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చామని, గత తొమ్మిదేళ్లలో పాఠశాలపై వారు చూపిన నమ్మకాన్ని 'బ్లూమ్ నెస్ట్' ద్వారా మరింత రెట్టింపు చేస్తామని యాజమాన్యం ప్రకటించింది. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో చిన్నారుల వికాసానికి కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. స్కూల్ టీచర్స్, పేరెంట్స్, విద్యార్థులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..







# చేగుంట అంబేద్కర్ యువజన సంఘ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**చేగుంట ఏప్రిల్ 11 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినవి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. ఈ జయంతి వేడుకలను ఉద్దేశించి అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు విష్ణు, చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల చదువుకోవాలని తపనతో ఆనాటి బ్రాహ్మణులతోటి పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలే.బీదవాళ్ళ కోసం దళితుల ఆత్మగౌరవం కోసం మార్పు జరగాలని పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే తన తల్లి చిన్నతనంలో చనిపోయింది ఏడు సంవత్సరాల వయసులో చదువు మానేసి తన భార్య అయినటువంటి సావిత్రిబాయి పూలేను చిన్న వయసులోనే చదువు నేర్పించి భారత దేశంలోనే మొట్టమొదటి మహిళగా తీర్చిదిద్దిన వ్యక్తి మన జ్యోతిరావు పూలే ఇలాంటి వ్యక్తి ఉండటం వలన నేటి సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన వితంతూ వెధవరాల కోసం పోరాడిన వ్యక్తి మన జ్యోతిరావు పూలే అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు విష్ణు, చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, ఎర్ర యాదగిరి, బక్క జీవన్, బక్క బాలేష్, ఎర్ర సంతోష్,ఎర్ర వెంకట్, ఎర్ర గణేష్,బ క్క నరేష్, మ్యాథరి నవీన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు



# గోరంట్ల లో 5 మంది పేకాట రాయుళ్ళు అరెస్టు

## 9650 నగదు స్వాధీన

గోరంట్ల, :గోరంట్ల పట్టణం లోని హిందూపురం రోడ్డులో పేకాట ఆడుతున్న 5 మంది పేకాట రాయుళ్ళను అరెస్టు చేసి,వారి వద్ద నుండి రూ.9650 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు, మండలంలో ఎవరైనా పేకాట,జూదం ఆడిన,ఆడించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# సంఘ సంస్కర్త, విప్లవయోధుడు జ్యోతిబా పూలే

## బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతా చంద్రమోహన్



అనంతపురం,:సామాజిక విప్లవ యోధుడు మహాత్మా జ్యోతిబా పూలే అని బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతా చంద్రమోహన్ కొనియాడారు. అనంతపురంలోని జిల్లా పరిషత్ ఆవరణలో గల మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ.. మహాత్మ పూలే దంపతులు సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు ఐసీడీఎస్ వెంకట్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రధర్ యాదవ్, అడ్వకేట్ మూర్తి, సీనియర్ నాయకులు బాలగొశీడ మహేష్, రాష్ట్ర వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దేవళ్ల మురళి, బాలరాజు పాల్గొన్నారు.

# గోరంట్ల లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

గోరంట్ల, :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ a చేనేత జౌళి శాఖ మంత్రి



యస్.సవితమ్మ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, మాజీ సర్పంచ్ సరోజ నాగే నాయక్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, కన్నారెడ్డి, బీ రే వేణుగోపాల్ రాయల్, నిమ్మల శ్రీధర్, మాజీ వార్డు సభ్యులు నాగరాజు,సుబ్బారెడ్డి, డైరెక్టర్ వెంకట రెడ్డి, రాజారెడ్డి, రమేష్, రవి నాయక్, శ్రీనివాసులు, కూటమి ప్రభుత్వం లో వివిధ హోదాలలో ఉన్నా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా పట్టభద్ర ప్రధానోత్సవ కార్యక్రమం



కదిరి, :పట్టణంలోని నారాయణ పాఠశాలలో 2025- 26 సంవత్సరానికి గాను విద్యార్థినీ విద్యార్థుల పట్టభద్రుల పట్టా ప్రధానోస్తవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, నారాయణ పాఠశాలల ఏజీఎం పఠాన్ సర్ఫరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు, తొలుత విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి,, చిన్నారుల ఆటపాటలతో హుషారు ఎత్తించారు, పాఠశాల ప్రాంగణం హర్షద్వానాలతో మారు మ్రోగిపోయాయి, అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం వేదిక పైనున్న విద్యార్థిని విద్యార్థుల కు పట్టభద్ర ప్రదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా నారాయణ పాఠశాలల ఏజీఎం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల కు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పిస్తూ ఉన్నత విద్య పట్ల ఆసక్తి నీ పెంపొందిస్తూ తర్ఫీదును ఇస్తున్నామని తెలియజేశారు, విద్యార్థి విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య అభ్యసించే విధంగా అవగాహన పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు, అనంతరం ఉత్తమ విద్య ను అభ్యసించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవార్డు ను అందజేశారు, అనంతరం ఉత్తమ ప్రశంసా పత్రాలను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల కోఆర్డినేటర్ రెడ్డి హరిత, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ రెహానా, హై స్కూల్ కోఆర్డినేటర్ పురుషోత్తం రెడ్డి, పాఠశాల అకాడమిక్ డీన్ జి విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ నియామత్, ఈ కిడ్జ్ వైస్ ప్రిన్సిపల్ సారా, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణ దార్శనికుడు జ్యోతిరావు మహాత్మ పూలే



కదిరి, :తొలి తరం నవ సమ సమాజ స్థాపన కొరకై గొడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే జయంతి ని పురస్కరించుకుని జ్యోతిరావు పూలే 200 జయంతిని పురస్కరించు కొని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్డు లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలానాటి పరిస్థితుల ప్రభావం పట్ల మహిళలకు విద్య అనవసరమని భావించిన మహాత్మా పూలే ,, నవ,సమాజాన్ని నిర్మాణ దిశగా మహిళల కు విద్య వికాసం కొరకు పాటుపడిన ఏకైక సామాజిక స్పృహ కలిగిన దాస్నికుడని కొనియాడారు, అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నాటి నుండే పునాది వేసిన మహనీయుడని తెలియజేశారు, మహిళా సాధికారతకు నాడు జ్యోతిరావు పూలే బాటలు వేశారని కొనియాడారు, అనంతరం ఆయన అడుగుజాడల్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు మహిళా రిజర్వేషన్లు, సాధికారత కొరకై ప్రభుత్వ చట్టబద్ధత కల్పిస్తూ మహిళా రిజర్వేషన్లను కల్పిస్తూ, మహిళలకు ఆస్తిలో సగభాగం వాటా హక్కును కల్పించిన మలితరం నాయకుడుగా చరిత్ర పుటల్లోకి ఎక్కాడానికి అభివర్ణించారు , అనంతరం, ఆయన ఆలోచనలకు మరింత ఊతమిస్తూ నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా సాధికారత, అభివృద్ధి కొరకై మరిన్ని రిజర్వేషన్లను కల్పిస్తున్నారని ప్రశంసించారు, రానున్న రాజకీయ పరిణామాల దృశ్య చట్టసభలలో మహిళలకు మరిన్ని రిజర్వేషన్లను కల్పిస్తున్నారని పేర్కొన్నారు , అనంతరం మహిళా మణులకు రిజర్వేషన్లకు ఊతమిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కే ఎస్ బహావుద్దీన్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు మోపురి చంద్రశేఖర్ బిజెపి నాయకులు తలుపుల గంగాధర్, తాజా మాజీ కౌన్సిలర్ లు కొలిమి జిలాన్, మాజీ కౌన్సిలర్ తజ్మల్, బిజెపి మైనారిటీ నాయకులు, సాదిక్ భాషా జయరాజ్, జనసేన నాయకురాలు అనురాధ, తెదేపా ఎస్సీ సెల్ నాయకురాలు ప్రేమలత, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పుట్టపర్తిలో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

పుట్టపర్తి, :కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలు నందు మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, కుల సంఘాల నాయకులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టెకులోడు ఎం జే పి ఏ పి బి సి డబ్ల్యు ఆర్ పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా బీసీ పథకాల కోసం లి?13,000 కోట్లులి కేటాయించగా, శ్రీ సత్యసాయి జిల్లాలో విద్యార్థుల ఆర్.టి.ఎఫ్ కొరకు ప్రత్యేకంగా 24 కోట్లు కేటాయించడం జరిగింద న్నారు, చేనేత కార్మికులకు 200 యూనిట్ల, పవర్ లూమ్ వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల ఒక్కో కుటుంబానికి ఏడాదికి సుమారు 24,000 నుండి 26,000 వరకు ఆదా అవుతుందన్నారు,గనుల లీజులలో వడ్డెర కమ్యూనిటీకి 15% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. వడ్డెరలు కోఆపరేటివ్ సొసైటీలుగా ఏర్పడి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ వృత్తుల వారికి శిక్షణతో పాటు 1 లక్ష వరకు ఆర్థిక సాయం అందుతుందని వివరించారు.
సీఎస్ఆర్ నిధులతో జిల్లాలోని వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన మరియు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా హిందూపురం నియోజకవర్గంలో 15 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టిన బర్జర్ పెయింట్స్ ప్రతినిధులు రాజేష్ మరియు దేవరాజులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. చివరగా, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పేద కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు అందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ విజయ సారథి,బీసీ సంక్షేమ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి,ఆర్డీఓ సువర్ణ , స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను,పత్తి చంద్ర శేఖర్,ఎన్.టి రామంజినమ్మ, వెంగమనాయుడు,భుక్య కాలే నాయక్,సోమ్లా నాయక్ ,వలిపి శ్రీనివాసులు,సమకోటి అదినారాయణ , చక్రపాని మరియు కుల సంఘం నాయకులు పాల్గొన్నారు .





# తనకల్లు మండలం నందిగానపల్లి గ్రామానికి చెందిన పసుపులేటి సాయికుమార్ అనే వ్యక్తిపై పిడి యాక్ట్....

## వివరాలను వెల్లడించిన కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి

కదిరి, :జిల్లా కలెక్టర్ ఎం శ్యాంప్రసాద్ ఐఏఎస్ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం రోజున కరుడుగట్టిన నేరస్థుడు పసుపులేటి సాయికుమార్ పై పీడి యాక్ట్ అమలు చేసి కడప సెంట్రల్ జైల్లో అప్పగించామన్నారు,పసుపులేటి సాయికుమార్ పై ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు కర్ణాటకలో 43 దొంగతనం కేసులో నమోదయ్యాయి,
కదిరి పోలీసు సబ్ డివిజన్ పరిధిలో అబూబకర్, అంజాద్, బాలమురళీకృష్ణ పై కలెక్టర్ ఆదేశాలతో గతంలోని పీడీ యాక్ట్ అమలులోకి తీసుకొచ్చామన్నారు,రౌడీ షీటర్లు, పాత నేరస్తులు వారి పద్ధతులు మార్చుకొని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జీవనం సాగించాలని కోరుతున్నామున్నేరు,శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉన్నతాధికారులకు తెలియజేసి వారి పైన కూడా పీడీ యాక్ట్ ప్రయోగిస్తామన్నారు,జిల్లా కలెక్టర్ ఎం శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కదిరి సబ్ డివిజన్ పరిధిలోని తనకల్లు మండలం నందిగానిపల్లికి చెందిన కరుడుగట్టిన నేరస్థుడు పసుపులేటి సాయికుమార్ పై పీడీ యాక్ట్ అమలు చేసి కడప సెంట్రల్ జైల్లో అప్పగించామని డిఎస్పి శివన్నారాయణ పేర్కొన్నారు. సాయి కుమార్ పై ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల్లో 43 దొంగతనం కేసులు నమోదైనట్లు తెలిపారు.
కదిరి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలోడీఎస్పీ శివన్నారాయణ స్వామి మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ ,ఎస్పీ ఆదేశాల మేరకు కదిరి పోలీసు సబ్ డివిజన్ పరిధిలో గతంలో అబూబకర్, అంజాద్ ,బాలమురళి పై పిడి యాక్ట్ ప్రయోగించామన్నారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్లు పద్ధతులు మార్చుకొని శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రశాంత జీవనం సాగించాలని సూచించారు. ఏమాత్రం శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఉన్నతాధికారులకు తెలియజేసి వారిపై పిడి యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా వేసవికాలంలో ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఇండ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ విలువైన ఆభరణాలు నగదు ఉంచుకోవద్దని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. అకస్మాత్తుగా ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా వాహనదారులు తమ వాహనాలు టైర్లలో గాలి ఏ విధంగా ఉంది ఇంజన్ పనితీరు గమనిస్తూ ఉండాలన్నారు. మద్యం సేవించి సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని సూచించారు. ప్రతి ఒక్క తల్లి తండ్రి బాధ్యతగా ఆలోచించి మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వొద్దన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ తప్పక ధరించాలన్నారు.



# ప్రేమోన్మాది దాడిలో కానిస్టేబుల్ కు గాయాలు




కడప, : కడప జిల్లా ఖాజీపేట మండలం రంగాపురం చెందిన కీర్తన హత్య కేసు నిందితుడు వెంకటేష్ చేతిలో పోలీసులు గాయపడ్డారు. పోలీసులను కడప జిల్లా ఎస్పీ నచికిత్ విశ్వనాథ్ మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఎస్పి కోరారు. ఈ సందర్భంగా కడప ఎస్పీ నచికిత్ విశ్వనాథ్ విలేకరులతో మాట్లాడుతూ ఖాజీపేట పోలీస్ స్టేషన్ పి సీలు శివయ్య నరసింహులు గాయపడ్డారని తెలిపారు. కీర్తన అనే అమ్మాయిని నిందితుడు వెంకటేష్ ఘోరంగా హత్య చేశారు. ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు కారణమని వెళ్ళడించారు. కీర్తన అనే అమ్మాయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో యువకుడు హత్యకు పాల్పడ్డాడని తెలిపారు. చికిత్స కోసం హాస్పిటల్ కి వెళుతూ మార్గమధ్యంలో మరణించిందని,నిందితున్ని సురక్షిత ప్రాంతానికి తరలిస్తుండగా పారిపోయాడని,అప్రమత్తమైన ఖాజీపేట పోలీసులు నిందితుడు కోసం గాలించారని, నిందితుడు పోలీసులపై కత్తితో తిరగబడ్డాడని,మా పోలీసులకు ఈ ఘటనలో గాయాలయ్యాయని, నిందితునికి పోలీసులు హెచ్చరిక జారీ చేశారనీ నిందితుడు సహకరించకపోతే ఖాజీపేట పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు జరిపారని, ఒక రౌండ్ గాలిలోకి మరో రౌండ్ లో నిందితుడి కాలిపై ఫైర్ చేశారని వివరించారు. నిందితుడికి కాళ్ళకి గాయమై చికిత్స కోసం రిమ్స్ కు తరలించడం జరిగిందని తెలిపారు. కడప జిల్లాలో మహిళలపై ఎటువంటి నేరాలకు పాల్పడిన గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల మీద తిరగబడితే ధైర్యంగా ఎదుర్కొంటాం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల రక్షణ రౌడీషీటర్లపై గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. క్రిమినల్ లను ఎవరిని కూడా కడప పోలీసులు ఉపేక్షించరని స్పష్టం చేశారు. మృతురాలి తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగిందని, నిందితునికి శిక్షపడేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం నుండి పోలీసుల నుండి ఉన్నతాధికారుల నుండి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. క్రిమినల్ చర్యలకు పాల్పడితే కడప పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటా మన్నారు.

# ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



గోరంట్ల, :గోరంట్ల పట్టణం లోని ఎస్సీ హాస్టల్ వద్ద ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ నిమ్మల విధ్యా ధరణి, మండల బీజేపీ కాంసమానత్వానికి ప్రతీక - విద్యకు మార్గదర్శి - అణగారిన వారిన వర్గాల ఆశా కిరణం మహాత్మ జ్యోతిరావు పూలే గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, మండల బిజెపి కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ సరోజ నాగే నాయక్, వార్డు సభ్యులు నాగరాజు, కూటమి నాయకులతోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం ఈ ఎఫ్ నాయకులు మధుసూదన్,తిరుపాల్ నాయక్, రమేష్, ఓబులేసు, ఏపియం నాగేంద్ర, ఋషబ దేవుడు, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ “వజ్రప్రహార్” కార్డన్ సెర్చ్

పుట్టపర్తి, : డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ, పర్యవేక్షణలో, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం తెల్లవారు జామున “ఆపరేషన్ వజ్రప్రహార్” కార్యక్రమంలో భాగంగా కదిరి , హిందూపురం ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కదిరి పట్టణంలో కుటాగుళ్ళు, ఎర్రగుంటపల్లి, కాలనీలలో కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి పర్యవేక్షణలో, కార్డన్ ఉ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. హిందూపురం పట్టణంలోని సిపిఐ కాలనీలో డీఎస్పీ కేవీ మహేష్ పర్యవేక్షణలో సిఐలు కరీం జనార్ధన్ నాయుడు,సబ్ డివిజన్ ఎస్ఐలు మరియు సిబ్బంది కలిసి అనుమానాస్పద ప్రాంతాలు, ఇళ్లు మరియు డ్రగ్స్ అమ్మకదారుల నివాసాలు, లాడ్జీలు రౌడీషీటర్స్ అనుమానిత వ్యక్తుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేయడంతోపాటు సరైన పత్రాలని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సి ఐ లు మాట్లాడుతూ ,రౌడీ షీటర్లు మరియు అనుమానిత వ్యక్తులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి, సత్ప్రవర్తనతో మెలగాలని, అసాంఘికకార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మాద కద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని డీఎస్పీ కోరారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.
medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..